విద్యార్థులు కష్టపడి చదువుకోవాలి

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి

- **ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి**

తాడూరు, సెప్టెంబర్ 13 : విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని కూచకుళ్ల సౌభాగ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం మొదటి సంవత్సరం విద్యార్థులకు సెకండ్ ఇయర్ విద్యార్థులు వెల్‌కం పార్టీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత స్థానాలను ఎదగాలన్నారు. గతంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లేక పోవడంవల్ల మండలప్రజలు తమ దృష్టికి ఈ విషయాన్ని తీసుకురావడంతో ప్రభుత్వ జూనియర్ కళాశాలకు సొంతంగా డబ్బులు వెచ్చించి రెండు ఎకరాల స్థలాన్ని కొనుగోలుచేసి కళాశాల భవనం నిర్మించడానికి సహకారం అందించానన్నారు. విద్యార్థులు విద్యాపరంగా ముందుకు వస్తే పేద విద్యార్థులందరికీ తనవంతుగా సాయం చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకటరమణ, మాజీ జెడ్పీటీసీ రోహిణి గోవర్ధన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ రేణుకమల్లయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఫ్రెషర్స్ డే

సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న బాలికలు

తిమ్మాజిపేట, సెప్టెంబర్ 13 : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఫ్రెషర్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో సీనియర్ విద్యార్థులు ఇటీవల కళాశాలలో చేరిన విద్యార్థులకు స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆటా, పాటలతో ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రిన్సిపాల్ అనసూయ మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నతస్థాయికి ఎదిగి కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు. జీహెచ్‌ఎంలు సత్యనారాయణశెట్టి, ప్రేమలతలు మాట్లాడుతూ.. విద్యార్థులు విలువలతో కూడిన విద్యను నేర్చుకోవాలన్నారు. చదువుతోపాటు క్రీడలను ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈ సంవత్సరం జరిగిన ఇంటర్ పరీక్షలలో తెలుగులో అత్యధిక మార్కులు సాధించిన 33 మంది విద్యార్థులకు తెలుగు అధ్యాపకురాలు జయలక్ష్మి రూ.1000 చొప్పున రూ.33వేలు అందజేశారు. ఈ సంవత్సరం ఇంటర్‌లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు అన్నపూర్ణ, జయలక్ష్మి, తులసి, వెంకన్న, శోభారాణి, షంషాద్, వెంకటయ్య, విజయలక్ష్మి, అనుహ్యా, కవిత, నరేష్, ఖయ్యూమ్ తదితరులు పాల్గొన్నారు.

కళాశాలలో ఫ్రెషర్స్ వేడుకలు

సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న విద్యార్థులు

నాగర్‌కర్నూల్, సెప్టెంబర్ 13 : చదువుతోపాటు వ్యక్తిత్వంలో ఉన్నతంగా ఎదగాలని జెడ్పీ హెచ్‌ఎస్ హైస్కూల్ హెచ్ ఎం భాస్కర్‌రెడ్డి అన్నారు. గురువారం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్‌డేను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు కేవలం చదువులో నే కాకుండా వ్యక్తిత్వంలో ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుప్రజాత, హెచ్‌ఎం సిద్దికి, ప్రభావతమ్మ, సంతోష్‌గౌడ్, వెంకటేశ్వర్‌రావు, షహజాదిబే గం, పద్మజ, ఇక్బాల్, శ్రీనివాసులు, రామారావు, రవీందర్‌రెడ్డి, స్వ ర్ణలత, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన ఉండాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో

- **ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో శ్రీనివాసులు**

నాగర్‌కర్నూల్, సెప్టెంబర్ 13 : సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని ఇన్‌ఛార్జి డీఎంహెచ్‌వో శ్రీనివాసులు సూచించారు. ఆత్మహత్యల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని నెల్లికొండలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. దేశంలో యువత ఎక్కువగా మానసిక ఒత్తిడి వల్ల చిన్న చిన్న కారణాలకే ఆత్మహత్యకు పాల్పడుతున్నారని, ప్రతి సమస్యకి ఒక పరిష్కారం ఉంటుందని, దానిని అవలంభించి సమస్యల నుంచి బయటపడాలే తప్పా ఆత్మహత్యకు పాల్పడవద్దన్నారు. ఏమైనా మస్యలు ఉంటే 14416 టోల్‌ఫ్రీ నెంబర్‌కు కాల్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు వైద్యాధికారి వెంకటదాసు, డాక్టర్ కృష్ణమోహన్, ప్రిన్సిపాల్ షాజహన్ సుల్తానా, ఉమెన్ ఎంపవర్‌మెంట్ అధికారిని ఉమాదేవి, శ్రీనివాసులు, విజయ్‌కుమార్, డాక్టర్ నీరజ్, సూపర్‌వైజర్లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

KIDNY STONES
★మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్‌లేని హోమియో పరిష్కారం, 47 సం. అనుభవంతో 100% గ్యారంటీ, జయసూర్య హోమియోక్లినిక్ A Centre for Kidny Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నం. 1058, తార్నాక, సికింద్రాబాద్. ఫోన్: 9866007924, 9550336677, 040-27000580
NT- 332617

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

రేవంత్‌రెడ్డిది అప్రజాస్వామిక పాలన

అక్రమ అరెస్టులపై గులాబీ నేతల ఆందోళన

వెల్దండ సెప్టెంబర్ 13 : సీఎం రేవంత్‌రెడ్డి పాలన అప్రజాస్వామిక పద్ధతిలో నడుస్తుందని, ప్రజలు తిరస్కరించే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని మాజీ ఎంపీపీ , బీఆర్ఎస్ నేత వెంకటయ్యగౌడ్ అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ అక్రమ అరెస్ట్‌లను నిరసిస్తూ శుక్రవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా వెల్దండ అంబేద్కర్ విగ్రహం వద్ద జాతీయ రహదారిపై ధర్నా, రాస్తారోకో నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను, నాయకులు అరెస్ట్‌లు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కాంగ్రెస్ అరాచకాలను ప్రజలు గమనిస్తూన్నారని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మధుసూదన్‌రెడ్డి, యాదగిరి, కొండల్‌యాదవ్, శ్రీనూ, రాములు, శేఖర్, ప్రభాకర్, మల్లేష్, నిరంజన్, చంద్రశేఖర్, గణేష్, ప్రవీణ్, శంకర్‌నాయక్ తదితరులు ఉన్నారు.

వంగూరులో..

వంగూరు, సెప్టెంబర్ 13 : ప్రజలకు ఇచ్చిన ఆరుగ్యారెంటీలను అమలు చేయలేక కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు నాటకాలు ఆడుతున్నారని బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు గణేష్ రావు, కేటీఆర్‌సేవా సమితి జిల్లా అధ్యక్షుడు సురెందర్‌లు పేర్కొన్నారు. హరీశ్‌రావు అరెస్టును నిరసిస్తూ ఆయన ఇచ్చిన పిలుపుమేరకు ధర్నాకు వెళ్తున్న బీఆర్ఎస్ నేతలను శుక్రవారం ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌లో వుంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ నేతల అక్రమ అరెస్టులు సరికాదన్నారు. వంగూరు మండలంలోని సీఎం రేవంత్‌రెడ్డి స్వగ్రామమైన కొండారెడ్డిపల్లిని మాత్రమే అభివృద్ధి చేస్తున్నారని, మండలం మొత్తాన్ని అభివృద్ధి చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రజలు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతో పాటు రైతులకు ఇచ్చే రైతుభరోసాకు కాంగ్రెస్ ప్రభుత్వం పంగనామాలు పెట్టిందన్నారు. అరెస్టు చేసిన వారిలో బీఆర్ఎస్ నేతలు సాయిలు, ఎల్లాగౌడ్, జంగయ్య, బాలస్వామిగౌడ్

వంగూరులో బీఆర్ఎస్ నేతలను అరెస్టుచేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించిన పోలీసులు

పెంట్లవెల్లిలో బీఆర్ఎస్ నాయకులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

రౌడీ పాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్

పెంట్లవెల్లి, సెప్టెంబర్ 13 : పెంట్లవెల్లి మండలంలో శుక్రవారం సింగిల్ విండో చైర్మన్ విజయరామారావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పోతుల వెంకటేశ్వర్లు, జటప్రోలు మాజీ సర్పంచ్ ఎస్‌కే ఖాజా, నాయకులు రాజేశ్, సురేందర్‌గౌడ్‌లను పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం వారిని సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో వారు విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలను మభ్యపెట్టి ప్రజాపాలన పేరుతో గద్దెఎక్కిన కాంగ్రెస్‌పార్టీ రౌడీపాలన కొనసాగిస్తుందన్నారు. రుణమాఫీ, రైతు భరోసాలను రైతులకు అందించాలని ప్రశ్నించినందుకు బీఆర్ఎస్ నాయకులపై దాడులు చేస్తున్నారన్నారు.

వాయిదాపడిన సంత వేలం

ఉప్పునుంతల, సెప్టెంబర్ 13 : మండలంలోని హైదరాబాద్ – శ్రీశైలం ప్రధాన రహదారిలో వెల్టూర్ స్టేజీ వద్ద ప్రతి ఆదివారం జరిగే గొర్రెలు, మేకల సంత బహిరంగ వేలంపాట శుక్రవారం వాయిదా పడ్డట్లు పంచాయతీ కార్యదర్శి ఉమాశంకర్ తెలిపారు. పంచాయతీ కార్యాలయంలో జరిగిన బహిరంగ వేలంపాటకు ముఖ్య అతిథులుగా డీఎల్‌పీవో వెంకట్‌ప్రసాద్, ఎంపీవో నారాయణ హాజరయ్యారు. సంతకు సొంతస్థలం లేనందున టెండర్ దక్కించుకున్న టెండర్‌దారుడు సరైన సమయంలో డబ్బులు చెల్లించకుండా గ్రామపంచాయతీకి బకాయి పడుతూ సంతను బలహీనపరుస్తున్నారని అందువలన ఆదాయం పెరగడం లేదన్నారు. సంతకు సొంతస్థలం కేటాయించిన తర్వాతనే బహిరంగ వేలం పాట నిర్వహించాలని ప్రజలు కోరారు.

విద్యార్థులకు క్విజ్ పోటీలు

లింగాల, సెప్టెంబర్ 13 : జాతీయ హిందీ భాషా దినోత్సవాన్ని స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జీహెచ్‌ఎం బషీర్‌అహ్మద్ మాట్లాడుతూ జాతీయభాష హిందీపై విద్యార్థులు ప్రతిఒక్కరూ ప్రాముఖ్యతను తెలుసుకోవాలన్నారు. అనంతరం క్విజ్ పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కొండయ్య, వెంకటేశ్వరశర్మ, శంకరయ్య, పురుషోత్తం, రాంచంద్రం, విజయ్‌కుమార్, శేఖర్, రమేష్, నర్సింహ, శశికళ, యాదమ్మ, సుజాత, కవితారాణి, రహిమా ఫర్హానబేగం, ధరమ్‌సింగ్, రహిమా షమీమ్‌బేగం పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

వెల్దండ సెప్టెంబర్ 13 : విద్యార్థులు చదువుతో పాటు క్రీడారంగాల్లోనూ రాణించాలని ఎస్సై కురుమూర్తి, ఎంఈవో చంద్రుడు అన్నారు. శుక్రవారం స్థానిక మోడల్ పాఠశాల ఆవరణలో నిర్వహించిన మండలస్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడలను వారు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎస్‌జీఎఫ్ క్రీడలను విద్యార్థులు వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం, వ్యాయామ ఉపాధ్యాయులు ఉన్నారు.

ఎక్సైజ్ దాడులు.. భారీగా బెల్లం స్వాధీనం

కల్వకుర్తి, సెప్టెంబర్ 13 : ఎక్సైజ్ సీఐ వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎక్సైజ్ పోలీసులు గురువారం అర్ధరాత్రి కల్వకుర్తి సమీపంలో నిర్వహించిన వాహనాల తనిఖీలో 2,100 కిలోల నల్లబెల్లాన్ని స్వాధీనం చేసుకున్నారు. సారా తయారీ దారులకు బెల్లాన్ని సరఫరా చేస్తున్న నలుగురిపై కేసులు నమోదు చేశారు. కచ్చితమైన సమాచారం మేరకు ఎక్సైజ్ సీఐ వెంకట్‌రెడ్డి కల్వకుర్తి పరిసరాల్లో వాహనాల తనిఖీ నిర్వహించారు. అశోక్ లీలాండ్ గూడ్స్ వాహనాన్ని తనిఖీ చేయగా అందులో ఉన్న 70బస్తాలలో 2,100కిలోల నల్లబెల్లాన్ని, సారా తయారీకి ఉపయోగించే 40కిలోల పటికను గుర్తించారు. గూడ్స్ క్యారియర్‌తో పాటు నల్లబెల్లం, పటికను స్వాధీనం చేసుకుని ఎక్సైజ్ స్టేషన్‌కు తరలించారు. నల్లబెల్లం, వాహనం విలువ 12లక్షల విలువ ఉంటుందని సీఐ చెప్పారు. బెల్లం సరఫరా చేస్తున్న వెల్దండ మండలం సిలోన్‌బావి తండాకు చెందిన రత్లావత్ మునియా, తర్నికల్ తండాకు చెందిన మూడావత్ వినోద్, గోపాల్‌తో పాటే వాహన డైవర్‌పై కేసులు నమోదు చేసినట్లు సీఐ వెంకట్‌రెడ్డి చెప్పారు. దాడులలో నార్యా, పరుశరాం, భిక్షపతి, నజీర్ పాల్గొన్నారు.

స్వాధీనం చేసుకున్న బెల్లం, వాహనంతో ఎక్సైజ్ సీఐ వెంకట్‌రెడ్డి,

ప్రతి శుక్రవారం డ్రైడే నిర్వహించాలి

తూడుకుర్తిలో విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్

పల్లె దవాఖానను సందర్శించిన కలెక్టర్

నాగర్‌కర్నూల్, సెప్టెంబర్ 13 : ప్రతి శుక్రవారం తప్పనిసరిగా డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించాలని కలెక్టర్ సంతోష్ ఆదేశించారు. శుక్రవారం మండలంలోని శ్రీపురం గ్రామంలో ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా పల్లెదవాఖానను కలెక్టర్ సందర్శించి, గ్రామంలో నీటినిలువ ప్రాంతాల్లో ఆయిల్‌బాల్స్‌ను వదలాలని సూచిచారు. సీజనల్ వ్యాధుల నివారణకు అంకితభావంతో కృషి చేయాలన్నారు. డెంగ్యూ కేసు న మోదైన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించి తక్షణమే నివారణ చర్యలు చేపట్టాలన్నారు. అంతకు ముందు పల్లెదవాఖాన పరిశీలించి రోజు ఔట్ పేషెంట్లు ఎంతమంది వస్తారు, పల్లెదవాఖానలో ఉన్న మందుల వివరాలు దవాఖానాకు వచ్చే ప్రజల వివరాలను వైద్యుడు రామకృష్ణను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట ప్రోగ్రాం అధికారి డా క్టర్ శ్రీనివాసులు, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ రవినాయక్, నాగర్‌కర్నూల్ ఎంపీడీవో కోటేశ్వర్, రెడ్‌క్రాస్ కార్యదర్శి కుమార్, ఉన్నారు. మండలంలోని తూడుకుర్తి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శుక్రవారం కలెక్టర్ సంతోష్ ఆకస్మిక తనిఖీ చేశారు. పరిసరాలను పరిశీలించి, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు రుచికరమైన భోజనాలను వండిపెట్టాలని వంటవారికి ఆదేశించారు.

పూజలందుకుంటున్న గణనాథులు

కల్వకుర్తి/ కల్వకుర్తి రూరల్, సెప్టెంబర్ 13 : వినాయకచవితి న వరాత్రులు ఉత్సవాలను పురస్కరించుకుని ప ట్టణంలో వినాయకులు భక్తుల నుంచి విశేషం గా పూజలందుకుంటున్నారు. దాతల సహకారంతో భక్తులకు మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. బస్టాండ్ స మీపంలోని కాశీ విశ్వనాథ్ యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని వద్ద మున్సిఫ్‌మెజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తులు శ్రీ దేవి, కావ్యలు పూజలు నిర్వహించారు. న్యాయమూర్తి కావ్య భక్తులకు అన్నదానం నిర్వహించారు. నిచ్చారు.

భక్తిశ్రద్ధలతో కుంకుమార్చన

పట్టణంలోని విద్యానగర్ వినాయక మండలి వద్ద శుక్రవారం కాలనీ మహిళలు కుంకుమార్చన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. లక్ష్మీదేవీకి కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. తిలక్‌నగర్ మహాదేవ్ యూత్ వినాయకుడికి ఘనంగా నిమజ్జనోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా స్వామివారికి పూజలు నిర్వహించి లడ్డూవేలం నిర్వహించారు. మొదటి లడ్డూను శేఖర్‌రూ.21,116, రెండోల డ్డూను మల్లేష్‌రూ.19,116, కలశాన్ని రూ. 1,916కి ప్రకాశ్ దక్కించుకున్నారు.

పెద్దకొత్తపల్లిలో..

పెద్దకొత్తపల్లి, సెప్టెంబర్ 13: మండలంలోని పెద్దకారుపాముల గ్రామంలో ఛత్రపతి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంవద్ద ఆ గ్రామానికి చెందిన భాస్కర్ వినాయకుడికి ప్రత్యేకపూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో యూత్‌సభ్యులు లింగస్వామి, సురేశ్, శివ, బొక్కలయ్య, విష్ణు, జగతి తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తి : పూజలు చేస్తున్న న్యాయమూర్తులు

కల్వకుర్తిలో నిమజ్జనంలో పాల్గొన్న భక్తులు

వీధికుక్కల దాడిలో మృతి చెందిన గొర్రెలు

వీధికుక్కల దాడిలో 12 గొర్రెలు మృతి

లింగాల, సెప్టెంబర్ 13 : వీధికుక్కల దాడిలో 12గొర్రెలు మృతి చెంది రూ.1.20లక్షలు ఆస్తినష్టం వాటిల్లిన ఘటన శుక్రవారం చోటు చేసుకున్నది. బాధిత గొర్రెలకాపరి మాడెం స్వామి తెలిపిన కథనం ప్రకారం.. మండలంలోని మానాజీపేట గ్రామంలో ఒకదొడ్డిని ఏర్పాటు చేసి గొర్రెలను పెంచుతున్నట్లు తెలిపారు. కాగా గురువారం గొర్రెలను మేతకు తీసుకొని వెళ్లి సాయంత్రం దొడ్డిలో కట్టేసి ఉంచగా గమనించిన వీధికుక్కలు దొడ్డిలో చొరబడి 12గొర్రెలపై దాడిచేసి హతమార్చినట్లు బోరున విలపించాడు. నెలరోజుల క్రితమే గ్రామంలో వీధి కుక్కలు 6 గొర్రెలపై దాడిచేసి హతమార్చిన ఘటన మరువకముందే మరో ఘటన జరిగిందన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శికి, ప్రత్యేకాధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేదని గ్రామస్తులు వాపోయారు. వీధి కుక్కల బారినుంచి కాపాడి బాధిత గొర్రెల కాపరిని ప్రభుత్వపరంగా ఆర్థికసాయం అందించి ఆదుకోవాలని గ్రామస్తులు, బాధితులు కోరుతున్నారు.

కల్యాణలక్ష్మి మంజూరులో ఎమ్మెల్యే వివక్ష తగదు

వంగూరు, సెప్టెంబర్ 13 : పేదింటి ఆడబిడ్డల వివాహాల కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కల్యాణలక్ష్మి నిధుల మంజూరులో స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ వివక్ష చూపడం తగదని మండల బీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు కోట్ల నరేందర్‌రావు శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అప్పటి ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్ పార్టీ లకతీతంగా ప్రతి ఆడబిడ్డకు కల్యాణలక్ష్మి మంజూరు చేయించి వారికి అండగా నిలిచారన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో వారు ఇచ్చిన హామీ మేరకు తులం బంగారం ఇవ్వకపోయినా ఫర్వాలేదు కానీ పార్టీలను చూడకుండా పేదింటి ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మి అందించి వారికి అండగా నిలువాలన్నారు. మండలంలోని కోనేటిపూర్ గ్రామంలో ఉద్దేశపూర్వకంగా కొందరికి ఎమ్మెల్యే వంశీకృష్ణ దరఖాస్తులపై సంతకం చేయకపోవడంతో వారు కల్యాణలక్ష్మీ పొందలేకపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

యువకుడి అనుమానాస్పదంగా మృతి

నాగర్‌కర్నూల్, సెప్టెంబర్ 13 : నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో ఓంనగర్ కాలనీలో ఓ యువకుడు ఉరేసుకొని అనుమానాస్పదంగా మృతి చెందిన ఘటన శుక్రవారం చోటు చేసుకున్నది. ఇందుకు సంబంధించి ఎస్సై గోవర్ధన్ తెలిపిన వివరాల ప్రకారం.. జిల్లా కేంద్రానికి చెందిన సాయినాథ్(30) ఇంట్లో అనుమానాస్పదంగా ఉరేసుకొని ఉన్నట్లు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చింది. సంఘటనా స్థలాన్ని సందర్శించిన పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జనరల్ దవాఖానకు తరలించారు. కేసున మోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మృతుడిని కాళ్లు కట్టేసి ఉండడంతో హత్యచేశారా, ఆత్మహత్యనా అనేది తెలియాల్సి ఉంది.

సీతారాం ఏచూరి ఆశయాలను కొనసాగిస్తాం

అచ్చంపేటలో ఏచూరి చిత్రపటం వద్ద నివాళి ..

అచ్చంపేట, సెప్టెంబర్ 13 : సీతారాం ఏచూరి ఆశయాలను కొనసాగిస్తామ ని సీపీఎంమండల కార్యదర్శి మల్లేష్ అన్నారు. శుక్రవారం మండలంలోని సింగారం గ్రామంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సింగారంశాఖ కార్యదర్శి చిన్నయ్య, ఆంజనేయులు, శ్రీనూనాయక్, జల్లయ్య, అంతయ్య, మాజీసర్పంచ్ బాల్‌లింగయ్య, పాల్గొన్నారు.

కొల్లాపూర్‌లో..

కొల్లాపూర్, సెప్టెంబరు 13 : సీతారాం ఏచూరిమృతి అనగారిన వర్గాలకు తీరని లోటని పేర్కొన్నారు. శుక్రవారం కొల్లాపూర్ పట్టణంతో పాటు, మండలంలోని పలు గ్రామాల్లో ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు.

నాగర్‌కర్నూల్‌లో..

నాగర్‌కర్నూల్, సెప్టెంబర్ 13 : విద్యార్థి ఉద్యమాల మార్గదర్శి ఏచూరిఅని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తారాసింగ్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సంతాపసభను నిర్వహించారు. కార్యక్రమంలో రాజేష్, అభిరామ్, కిరణ్, జయవర్ధన్ పాల్గొన్నారు.

వంగూరులో..

వంగూరు, సెప్టెంబర్ 13 : మండలంలోని రంగాపూర్‌లో సీపీఎం ఆధ్వర్యంలో సీతారాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆంజనేయులు, మాజీ సర్పంచు ఝాన్సీ పాల్గొన్నారు.

పత్తిసాగుపై అవగాహన

బిజినేపల్లి, సెప్టెంబర్ 13 : మండలంలోని పాలెం గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం వ్యవసాయ విస్తరణాధికారులకు వ్యవసాయంలో నూతన సాంకేతికతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కేవీకే కోఆర్డినేటర్ ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ అధిక సాంద్రత పత్తిసాగుపై ఎక్కువ విస్తీర్ణంలో ప్రదర్శన క్షేత్రాలు నిర్వహించి సాంకేతికత ప్రాముఖ్యతను రైతులకు తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఏడీఏ పూర్ణచంద్రారెడ్డి, శాస్త్రవేత్తలు రామకృష్ణ, రాజశేఖర్, ఏఈవోలు ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత

కొల్లాపూర్, సెప్టెంబర్ 13 : మండలంలోని ఎన్మన్‌బెట్ల గ్రామానికి చెందిన బాలమ శమ్మ శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మండల నాయకుడు సురేందర్‌రావు బాధిత కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. అంతిమ సంస్కారాలకు రూ.5 వేలు అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రజిత, బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు కురుమయ్య, నాయకులు గోవిందుగౌడ్, మాదాసి కురువసంఘం రాష్ట్ర కార్యదర్శి ధర్మయ్య, నాయకులు రామకృష్ణ, సాయికుమార్ తదితరులు ఉన్నారు.

వెల్దండలో..

వెల్దండ, సెప్టెంబర్ 13 : మండలంలోని చెదురుపల్లిలో ఎడ్ల సీతారామయ్య అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో బాధిత కుటుంబాన్ని బీఆర్ఎస్ నాయకుడు పోలె అశోక్ శుక్రవారం పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. రూ.3వేలు ఆర్థిక సాయం అందజేశారు. బీఆర్ఎస్ పక్షాన అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో నాయకులు తిరుపతయ్యగౌడ్, డాకయ్య, సహదేవ్, శివ, మహేష్, శ్రీరాములు ఉన్నారు.

పెండింగ్ బిల్లులు ఇవ్వాలని కలెక్టర్‌కు వినతి

నాగర్‌కర్నూల్, సెప్టెంబర్ 13 : జిల్లా వ్యాప్తంగా పాఠశాలల్లో మధ్యాహ్నం భోజనం వండిపెడుతున్న కార్మికుల పెండింగ్ బిల్లులు వెంటనే మంజూరు చేయాలని కోరుతూ శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టర్ సంతోష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మధ్యాహ్న భోజన కార్మికులకు 8నెలల నుంచి పెండింగ్ బిల్లులు రాక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని